
RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 90 | పేజీలు : 4 | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## ప్రపంచానికి భారత ఆధ్యాత్మిక జ్ఞానం పరిష్కారం చూపుతుంది

భారత్‌లో ధర్మం, దేశం వేర్వేరు కాదని మోహన్ భగవత్ స్పష్టీకరణ

దేశానికి ధర్మమే ప్రయోజనమని, ధర్మమే దేశాన్ని నిలబెడుతుందని వ్యాఖ్య

### మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలో

# నివాళులర్పించిన వైయస్ జగన్



తాడేపల్లి బ్యూరో

మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన నివాసంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సమరానికి మహాత్మా గాంధీ అందించిన సేవలను, దేశ నిర్మాణంలో లాల్ బహదూర్ శాస్త్రి పోషించిన పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, రాయన భాగ్యలక్ష్మి, పూనూరు గౌతమ్‌రెడ్డి, వంగవీటి నరేంద్ర, అంకంరెడ్డి నాగనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## నాటి యువగళం హామీ.. నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!

- 'యువగళం' పాదయాత్ర హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- రాయలసీమలో రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- మదనపల్లె వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన సర్కార్
- 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయి చేయూత
- ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా

# అనంత్ అంబానీ రాష్ట్ర ముద్దుబిడ్డ

- అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు
- మదనపల్లెలో రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- నన్ను ఏపీ బిడ్డగా చూడాలంటూ అనంత్ అంబానీ భావోద్వేగ ప్రసంగం
- ఎమోషనల్ గా స్పందించిన చంద్రబాబు
- కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ భాగస్వామ్యం కావాలని సీఎం ఆకాంక్ష

అమరావతి

"అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన



దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది. అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి - మిగతా3లో



## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్



## తెలంగాణలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

- 12 ఏళ్ల తర్వాత పెంపు
- తెలంగాణలో 12 ఏళ్ల తర్వాత సవరించిన ఆటో ఛార్జీలు
- కనీస ఛార్జీ రూ. 30, ఆ తర్వాత కిలోమీటరుకు రూ. 14గా నిర్ధారణ
- రాత్రి 11 నుంచి ఉదయం 5 వరకు ఒకటిన్నర రెట్లు అధిక ఛార్జీ
- మూడు నెలల్లో మీటర్లు మార్చాలని డ్రైవర్లకు ఆదేశాలు
- పెరిగిన ఖర్చుల దృష్ట్యా ప్రభుత్వ కమిటీ సిఫారసులతో నిర్ణయం


# డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం

- పాఠశాలల్లో అల్పాహార పథకం..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన



హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరపున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరపున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం - మిగతా3లో



## గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ

హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం - మిగతా3లో



## బీజేపీలో చేరిన సీరియల్ నటులు..

- ఆహ్వానించిన రాంచందర్ రావు
- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ

## రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు అనందపడుతున్నాయి
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తా



శుక్రవారం 2 అక్టోబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## ఆధునిక వ్యవసాయ యంత్రాలు... వ్యవసాయ ఖర్చులు తగ్గిస్తాయి.

**పుట్టపర్తి కార్యక్రమంలో పాల్గొన్న గోరంట్ల తెలుగు తమ్ముళ్లు.**

**గోరంట్ల అక్టోబర్ 2 సిమ వార్త సాయంత్రం.**



పుట్టపర్తిలోని సాయిరామంలో నిర్వహించిన కస్టమ్ హైరింగ్ సెంటర్ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ,జోలి శాఖ మంత్రి సవితమ్మ సహచర మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ మాజీమంత్రి రఘునాథ్ రెడ్డి తో కలసి పాల్గొన్నాను.రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి, వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడమే కస్టమ్ హైరింగ్ సెంటర్ల ప్రధాన లక్ష్యంమని తెలిపారు ఈ కార్యక్రమంలో హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ మండల్ నాయకులు నిమ్మల శ్రీధర్, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ యాదవ్ యూనిట్ ఇంచార్జ్ శ్రీకాంత్ యాదవ్ కురుబ మహేంద్ర గంగిరెడ్డి యాదవ్ ఇతరులు పాల్గొన్నారు






# రత్నాల సీమ కై లక్ష కోట్లు..!!



**.....లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు నేడు శ్రీకారంలి**

**.....రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపిన మంత్రి సవితలి**

**.....సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభం**

**.....హార్టికల్చర్ హబ్‌తో మారనున్న రాయలసీమ రూపురేఖలు**

**.....రూ.26 వేల కోట్లతో 52 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి**







## గాంధీ బాటలో నడుద్దాం... అహింస సమాజాన్ని స్థాపిద్దాం

**.....గాంధీ జయంతి సందర్భంగా మంత్రి సవిత నివాళులు.**

**పెనుగొండ పట్టణంలో భారీ ర్యాలీ... మంత్రి సబితా వెంట నడిచిన అశేష జనం.**





**పెనుకొండ అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెనుకొండలోని గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను మంత్రి సవిత సన్మానించి, వారికి గిఫ్ట్ బాక్సులను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మంత్రి అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత నిర్మాణంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో ముఖ్యమైనవని మంత్రి సవిత అన్నారు. వారి కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "హార్టికల్చర్ హబ్‌తో.... సీమ రైజింగ్"కి శ్రీకారం..

**.....”హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్” కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా వీక్షించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఆయా శాఖల డైరెక్టర్లు, తదితరులు..**

**.....హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమకు ఎంతో ఉపయోగం.. : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.**

**....సీమ ప్రాంతాన్ని ప్రధాన ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం...జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**




**అనంతపురం, అక్టోబర్2 సీమ వార్త సాయంత్రం.**

“హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్” పేరుతో రాయలసీమ స్వర్ణ భవిష్యత్తు కోసం రూ.1 లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం మరియు ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , తదితరులు పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఏర్పాటు చేసిన వర్చువల్ వీక్షణ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ?రాయలసీమ అభివృద్ధి చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం 2
అక్టోబర్ 2026

# రత్నాల సీమ కై లక్ష కోట్లు..!!

**పెనుకొండ అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.**

లక్ష కోట్లతో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా మారబోతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం వరకు రైతులతో కలిసి మంత్రి సవిత ర్యాలీ నిర్వహించి హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు 'రాళ్లసీమ'గా పిలవబడిన రాయలసీమ ప్రాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సస్యశ్యామలంగా మారుతోందన్నారు.ఇప్పటికే రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని తెలిపారు. తాజాగా రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో వాణిజ్య పంటల సాగుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ, ఉద్యానవన క్షేత్రంగా అభివృద్ధి చెందనుందని మంత్రి సవిత పేర్కొన్నారు.



### రూ.26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు

హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టులో భాగంగా 13 జిల్లాల పరిధిలో 201 క్లస్టర్లలో వినూత్న పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఉద్యానవన సాగు విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా మైక్రో ఇరిగేషన్‌కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఉద్యానవన రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు వెచ్చించి రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పంటల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా పంటల వృథాను అరికట్టడంతో పాటు రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత రంగాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి సవిత తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని మంత్రి సవిత అన్నారు. 'రాళ్లసీమ'ను 'రతనాలసీమ'గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 02 సీమవార్త సాయంకాలం :**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ నగర్ లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవత కృష్ణమూర్తి, తలుపుల ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ గ్రంథే శ్రీనివాసులు, తబ్జుల్ లక్ష్మీనారాయణ, గూడూరు శ్రీనివాసులు, నాగరాజు, ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేళ స్వర్ణలో గ్రామసభ




**సోమందేపల్లి అక్టోబర్ 2 సీఎం వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి కేతిగాని చెరువు గ్రామాలలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. స్వర్ణ గ్రామంలో గాంధీ జయంతి వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రాహ్మణపల్లి లో పంచాయతీ సెక్రెటరీ అరుణ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలు మౌలిక వసతులు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు కావాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు ఇర్ఫాన్ ఖాన్ ప్రజలు పాల్గొన్నారు. కేతిగాని చెరువు గ్రామంలో గ్రామసభ నిర్వహించగా పెద్దలు ప్రజలు పంచాయతీ సిబ్బంది పంచాయతీ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. గ్రామ సమస్యలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పంచాయతీ అభివృద్ధి అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ

**సోమందేపల్లి అక్టోబర్ 2 సీమ వార్త సాయంకాలం**




మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన "ప్రత్యేక గ్రామ సభ" నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు నేడు "పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక గ్రామ సభ" ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో అధికారులు నాయకులు మాట్లాడుతూ "ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, త్రాగునీరు, విధి దీపాలు,పారిశుధ్యం, ఆరోగ్యం, బాల్య వివాహాలు నిర్మూలన పౌష్టిక ఆహారం మరియు గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ఎంపిడిఓ వెంకటలక్ష్మమ్మ, జనసేన పార్టీ నాయకులు రంగేపల్లి నాగరాజు, డిప్యూటీ ఎంపిడిఓ ప్రేమకుమార్, యం.ఎస్.జీ.ఓ రాజశేఖర్,సిడిపిఓ శాంతలక్ష్మి, సూపర్ వైజర్ శుభ రాణి, పంచాయతీ సెక్రెటరీలు వేణుగోపాల్, యోగీశ్వర్, చౌడేశ్వరి,గౌతమి,రూరల్ వాటర్ సప్లై సిబ్బంది జగదీష్, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది.వైద్య సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్లు, అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే రాష్ట్ర ఉద్యోగుల సంఘం లక్ష్యం




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 2, (సీమవార్త , సాయంకాలం):** ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర అధ్యక్షుడు ఇంజా సోమశేఖరరెడ్డి పేర్కొన్నారు. సంఘం ప్రథమ వార్షికోత్సవ సమావేశాన్ని శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు సోమశేఖరరెడ్డి, సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఏడాది కాలంగా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్, పీఆర్ఏలకు కనీస వేతనం, అన్ని శాఖల్లో ఖాళీలను శాస్త్రీయ పద్ధతిలో భర్తీ చేయడం, పీఆర్సీ కమిటీ నివేదికతో పాటు ఐఆర్ ప్రకటించడం, ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయికుమార్, ఉపాధ్యక్షుడు గరుడాచలం, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేంద్రరెడ్డి, దివాకర్, ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, తాలూకా సభ్యులు సుబ్బారాయుడు, కేశవరెడ్డి, వీఆర్ఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్, విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు కోటా ఓబులరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయుడు అవ్వారు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**డి.హీరేహాల్, అక్టోబర్ 2 (సీమవార్త సాయంత్రం):** డి.హీరేహాల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రంజిత్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆర్యవైశ్య చైర్మన్ నాగళ్ల రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు గాంధీజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ సర్పంచ్ కురుబ తిప్పేస్వామి, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, విద్యార్థులు, టీడీపీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి.. సిపిఐ పార్టీ



**సోమందేపల్లి అక్టోబర్ 2 సీమ వార్త సాయంకాలం** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమందేపల్లి మండల సిపిఐ పార్టీ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని నిరసన తెలిపారు. కమిషనర్ నియామక కమిటీ లో భారత ప్రధాన న్యాయమూర్తిని భాగస్వామ్యం చేయాలని ఎస్ఆర్ఐ ప్రక్రియను నిలిపేయాలని డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ యాదవ్ సహాయ కార్యదర్శి కాంప్రేడ్ చాంద్ బాషా చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి మండల కమిటీ నాయకులు గంగరాజు భవన నిర్మాణ మండల నాయకులు మల్లేష్ ఆంజనేయులు రాజేష్ రమేష్ అనిల్ హరి నరసింహులు శ్రీనివాసులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## "హార్టికల్చర్ హబ్ తో....సీమ రైజింగ్"కి శ్రీకారం..





**-మొదటిపేజీ తరువాయి**

అద్భుతమైన రోజని తెలియ జేస్తున్నామన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ఉద్యానవన (హార్టికల్చర్) పంటలకు దేశంలోనే పేరొందిందని, భారతదేశంలోనే ఏ జిల్లాలోనూ లేని విధంగా 28 రకాల పంటలను పండించే ఏకైక జిల్లా అనంతపురం జిల్లా అని అన్నారు. ఈ జిల్లా ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకు పండ్లను ఎగుమతి చేస్తున్నామన్నారు. ?పంటల నాణ్యతను పెంచడం, భవిష్యత్తులో నిపుణుల సలహాలు, సాంకేతిక విలువల ద్వారా పంటలను కాపాడుకోవడంతో పాటు మంచి ధర లభించేలా హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మదనపల్లెలో ప్రపంచంలోనే మొట్టమొదటి "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" ఏర్పాటుకు గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం సహా 10 జిల్లాల్లోని దాదాపు 303 మండలాలను ఈ క్లస్టర్లలో చేర్చడం జరిగిందన్నారు. 200కి పైగా క్లస్టర్ల ద్వారా 5,500 గ్రామాలకు హార్టికల్చర్‌ను విస్తరిస్తూ, గతంలో ఉన్న 6 లక్షల ఎకరాల సాగును 15 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ హార్టికల్చర్ హబ్ ద్వారా దాదాపు 10 లక్షల మంది రైతులకు నేరుగా ఉపయోగపడటమే కాకుండా, 45 లక్షల రైతు కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు.?కరువు సీమగా ఉన్న రాయలసీమను ప్రపంచ స్థాయిలో ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్ది, రైతన్నల ముఖాల్లో సంతోషం నింపడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్"తో రాయలసీమ ప్రాంతాన్ని ప్రధాన ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ప్రభుత్వ పెట్టబడి 40 వేల కోట్లు, ప్రైవేట్ పెట్టుబడి 60 వేల కోట్లు కలుపుకొని మొత్తం ఒక లక్ష కోట్ల రూపాయలతో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అనంతపురం ?జిల్లాలో కూడా దీనికి సంబంధించి సుమారుగా 41 క్లస్టర్లలో, 32 మండలాల్లో ఎలిజిబుల్ క్లస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, ఇవి 338 ఆర్ఎస్కే పరిధిలో --- మేజర్ గా హార్టికల్చర్ ఇంపార్టెంట్ గా ఉన్న ఆర్ఎస్కేలను ఎంపిక చేసి, దాని నుంచి 41 క్లస్టర్లు చేయడం జరిగిందన్నారు. ఉద్యానవన రంగానికి సంబంధించిన అంశాల వారీగా నిర్దేశించిన భౌతిక లక్ష్యాలు మరియు మొత్తం అంచనా వ్యయం 2,252.31 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వాల్మీకి / బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు అంకె ఈశ్వరయ్య, లక్ష్మీనరసింహమూర్తి, ఎపి నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, ఎపి రజక సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఎపి నూర్ భాష / దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, డైరెక్టర్ నాగభూషణం, జిజిహెచ్ కమిటీ మెంబర్ ఎం.నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టికల్చర్ డిడి ధనుంజయ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, ఏపీఎంఐపి శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**సోమందేపల్లి అక్టోబర్ 2 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో 157 వ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెచ్చం అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ 1893 సంవత్సరంలో ఒక కేసు నిమిత్తమై దక్షిణాఫ్రికా వెళ్లారని అక్కడ తెల్ల జాతీయుల పై చూపుతున్న వివక్షను వర్ణ వివక్షను ప్రత్యక్షంగా అనుభవించారని అక్కడే మొట్ట మొదటిసారిగా సత్యాగ్రహం అనే అవసరాన్ని ప్రయోగించి సఫలీకృతులయ్యారని తెలిపారు. 1915 భారతదేశానికి తిరిగి వచ్చిన గాంధీజీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో స్వాతంత్ర పోరాటాన్ని ఉధృతం చేశారన్నారు. 1920 సంవత్సరంలో విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారన్నారు.1930 ఉప్పు సత్యాగ్రహం మీద బ్రిటిష్ పన్నును వ్యతిరేకిస్తూ సబర్మతి ఆశ్రమం నుండి దండి వరకు పాదయాత్ర చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రత్నయ్య నాగరాజు గుప్త రాధాకృష్ణ ఆదినారాయణమూర్తి రవీంద్రబాబు గుండా రాఘవేంద్ర మేడిమి సుబ్రహ్మణ్యం జగదీశ్వర్ నాగభూషణం ఉమాశంకర్ తల్లం బాలజీ హరీష్ అశోక్ ఓంకార్ సుబ్బరాజు శ్రీధర్ రాజేష్ గోకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింసే గాంధీజీ చూపిన మార్గం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 2, (సీమవార్త , సాయంకాలం):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ప్రొద్దుటూరు నగరం–1 నాయకులు, కార్యకర్తలు గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. గాంధీజీ ఆచరించిన సత్యం, అహింస, స్వచ్ఛత, క్రమశిక్షణ వంటి విలువలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. భగవద్గీతలోని కర్మ, ధర్మం, సత్యం వంటి బోధనలు గాంధీజీ జీవితంపై ప్రభావం చూపాయని తెలిపారు. స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కంబగిరి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుపాకుల చౌడయ్య, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సూర్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాన్‌వల్లి, బీజేపీ సీనియర్ నాయకులు రాగల రమణయ్య, చలపతిరావు, గురువురెడ్డి, సంజీవరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంకదారి నరేంద్రరావు కార్యక్రమానికి నేతృత్వం వహించారు.



సీమ వార్త సాయంకాలం

శుక్రవారం 2
అక్టోబర్ 2026

# ప్రశ్నించే తత్వంతోనే హక్కులు సాధించగలం.



....ప్రజా మానవ హక్కుల కమిటీ.... సీమ జోన్ సెక్రటరీగా ఆగిశం నాగరాజు.

... పట్టణంలోని ఎస్వీవీఎమ్ డిగ్రీ కాలేజీలో ప్రత్యేక సమావేశం.

**గోరంట్ల అక్టోబర్ 2 సిమ వార్త సాయంత్రం.** అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని రాయలసీమ జోన్ వారి ఆధ్వర్యంలో మహిళల భద్రత హక్కుల చట్టాలు మరియు మహిళపై సమాజంలో ఉన్నటువంటి బాధ్యతలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్వీవీఎం డిగ్రీ కాలేజ్ మరియు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల్లో లో మహిళల భద్రత హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీ హెచ్ ఆర్ సీ జాతీయ అధ్యక్షులు జే నాగేంద్ర, ఏపీ ఉమెన్స్ వింగ్ సెక్రటరీ కే ఉమా మహేశ్వరీ, ఉమెన్స్ వింగ్ ఏపీ స్టేట్ మెంబెర్ భారతి, ఏపీ అధికార ప్రతినిధి డి , ఉమా శంకర్, రాయలసీమ పీ హెచ్ ఆర్ సీ గౌరవ అధ్యక్షులు వీరభద్రప్ప , రాయలసీమ పీ హెచ్ ఆర్ సీ అధ్యక్షులు రమేష్ బాబు , స్టేట్ పీ హెచ్ ఆర్ సీ సెక్రటరీ రఫీక్ అతిథులుగా హాజరయిన ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే సమాజంలో తమ యొక్క భాద్యత ను గుర్తించి మెలగాలని ఎవరికైనా అన్యాయం జరిగితే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకుని వారి యొక్క హక్కులను కాపాడుకోవాలని తెలియజేసారు. ఎక్కడయినా సమస్య ఎదురైయితే కుంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని పిడికిలి బిగించి ముందుకెళ్తే ఎంతటి సమస్యనయినా సానుకూలంగా సాధించుకోవచ్చని తెలిపారు. సమాజంలో జరిగే అన్యాయాలను, ఆరాచకాలను ఎదురించాలంటే మీకు ఎప్పుడూ పీ హెచ్ ఆర్ సీ మీకు తోడుగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో



కొత్తగా ఎన్నుకోబడిన రాయలసీమ ఉమెన్స్ వింగ్ సెక్రటరీ కరణం శ్రావణి ని వానవోలు, రాయలసీమ జోన్ సెక్రటరీగా దేవాంగం ఆగిశం నాగరాజు ని గోరంట్ల, గోరంట్ల మండల అధ్యక్షులుగా బండారు గణేష్ గోరంట్ల, సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బాలాజీ సెక్రటరీ గంగాధరప్ప హిందూపురం వారికి వారి ధ్రువపత్రాలను అందజేసి అనంతరం కొత్తగా ఎన్నుకోబడిన వారిని మరియు అతిథులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ పీ హెచ్ ఆర్ సీ ఉపాధ్యక్షులు ఇద్దరు నరసింహ మూర్తులు, శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు అజాద్, కవిత, ధనమ్మ, ధోని మోహన్, లక్ష్మి, భాస్కర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## మడకశిర లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన....మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. యనమల సుదాకర్. టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి.**



**మడకశిర అక్టోబర్ 2 సీమ వార్త సాయంకాలం** గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మడకశిర నియోజకవర్గ అబ్జర్వర్ యనమల సుధాకర్ లు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ :-సత్యం, అహింస నినాదంతో స్వదేశం కోసం పొరాడిన గొప్ప దర్శినికుడు గాంధీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి పేర్కొన్నారు.గాంధీ సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకొని నవ భారత నిర్మాణానికి మనమందరం పనిచేయాలన్నారు.గాంధీ లాంటి గోప్ప మనిషి జయంతి వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టంగా భావించాలి, మడకశిర నియోజకవర్గం ప్రజలందరికి కుడా గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. సింగల్ విండో అధ్యక్షుడు నరేష్ కన్నా. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ మండల కన్వీనర్లు, నాగరాజు. జిల్లా కమిటీ అధ్యక్షులు నాగేంద్ర. మాజీ కౌన్సిలర్లు నాగరాజు. హనుమంతు. విక్రమ్. నారాయణప్ప.నాయకులు సుబ్బరాయుడు. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు మారుతి.క్లస్టర్ ఇంచార్జ్ బేగార్లపల్లి రవి. డాక్టర్ కృష్ణమూర్తి. పుల్లయ్య చౌదరి. భాస్కర్ రెడ్డి. శ్రీరాములు. హేమంత్. రవి. డీలర్లు చంద్ర.సోము.ఈ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాడు బూదిలి లో గ్రామసభ.



**గోరంట్ల అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** గాంధీ జయంతి ని పురస్కరించుకొని బూదిలి పంచాయతీ ప్రత్యేక అధికారి ఈ రామకృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై సమీక్ష చేయడం జరిగింది.స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో విధులు నిర్వహించిన గ్రీన్ అంబాసిడర్లకు దసరా పండుగ పురస్కరించు చిన్న సన్మాన కార్యక్రమశీ జరిగింది, పాల్గొన్నవారిలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ, గ్రీన్ అంబాసిడర్స్, తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు,ప్రజలు,సింగిల్ విండో అధ్యక్షులు శంకర రెడ్డి , గంధం బాలాజీ,బూత్ ఇంచార్జి రామచంద్ర, ఈడిగ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ విజి,ఈడిగ కుమార్, స్కూల్ చైర్మన్స్ రోషన్, షబ్బీర్,పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాడు... స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు.

**ఎంపీడీవో కమలా భాయ్ ఆధ్వర్యంలో... గోరంట్ల పంచాయతీలు గ్రామసభ.**




**గోరంట్ల అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో కమలా బాయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మహాత్మ చిత్రపటానికి పూజలు నిర్వహించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గురుస్వామి, మాజీ వార్డ్ మెంబర్ కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న.....

## ధర్మశాస్త్ర అయ్యప్ప గుడి నిర్మాణం.

**20 సెంట్లు 60 లక్షల పైగా ఖర్చుతో సుందరంగా గుడి నిర్మాణం.**





**చెన్నై కొత్తపల్లి అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని మండల కేంద్రంలో 20 సెంట్లు స్థలంలో నిర్మిస్తున్న పార్క్ ప్రాంగణంలో దాతల సాయంతో .60 .లక్షల పైబడి వ్యయంతో నిర్మిస్తున్న పనులు.. చకచగా జరుగుతున్నాయి.. దీనికి ముఖ్యులు ఆలయ కమిటీ సభ్యులు' చొరవతో పనులు వేగవంతం చేస్తున్నారు.కమిటీ సభ్యులు అక్కడే ఉండి. పనులను జాగ్రత్తగా చూసుకుంటూ. ఆ గుడిని అంగరంగ వైభవంగా నిర్మించాలని. పట్టుదలతో ముందు కు వచ్చి పనులు పనులు జరిపిస్తున్నారు. అదేవిధంగా. ఆలయానికి. అమెరికాలో ఉండే .. తన సొంత గ్రామమైన చిన్న కొత్తపల్లి మండలం పల్లెనిగారిపల్లిలో. ఉండే. గిరిధర్ రెడ్డి ఆయన సతీమణి మాధవి లు కలిసి. 2.15.000.ఆలయానికి అందజేశార అందజేసిన వారికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా మండలంలో దాతలు ఇంకా ఎవరైనా ఉంటే ధర్మశాస్త్ర అయ్యప్ప గుడికి విరాళాలు అందజేసి. ఇంకా అభివృద్ధి చేయాలని. ఆలయ కమిటీ సభ్యులు భగవంతుని ఆశిస్తున్నారు.

## పురం లో... విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నేతలు.**



**హిందూపురం అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** భారతీయ జనతా పార్టీ జాతీయ సెల్స్ కో కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా కేక్ కట్ చేసి అనంతరం స్థానిక లేపాక్షి రోడ్ కైవారం యోగి నారాయణ సేవాసంస్థ నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సంస్థ నిర్వాహకులు రవిశంకర్ కు 2(50ఎస్త్ర) పాకెట్స్ బియ్యం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నంద్యాల జిల్లా ఇంచార్జి పి డి పార్థసారథి సీనియర్ నాయకులు వరప్రసాద్ ఆదర్శ్ కుమార్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుమలేశ్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ లేపాక్షి మాజీ అధ్యక్షులు బద్రి వెంకటరామిరెడ్డి సునీల్ గోవిందరాజులు శేఖర్ నాగరాజు సుబ్రమణ్యం అడ్వకేట్ గోవిందు పాతలింగ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## గాంధీ జయంతి నాడు బూదిలి లో గ్రామసభ.



**గోరంట్ల అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** గాంధీ జయంతి ని పురస్కరించుకొని బూదిలి పంచాయతీ ప్రత్యేక అధికారి ఈ రామకృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై సమీక్ష చేయడం జరిగింది.స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో విధులు నిర్వహించిన గ్రీన్ అంబాసిడర్లకు దసరా పండుగ పురస్కరించు చిన్న సన్మాన కార్యక్రమశీ జరిగింది, పాల్గొన్నవారిలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ, గ్రీన్ అంబాసిడర్స్, తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు,ప్రజలు,సింగిల్ విండో అధ్యక్షులు శంకర రెడ్డి , గంధం బాలాజీ,బూత్ ఇంచార్జి రామచంద్ర, ఈడిగ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ విజి,ఈడిగ కుమార్, స్కూల్ చైర్మన్స్ రోషన్, షబ్బీర్,పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాడు... స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు.

**ఎంపీడీవో కమలా భాయ్ ఆధ్వర్యంలో... గోరంట్ల పంచాయతీలు గ్రామసభ.**




**గోరంట్ల అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో కమలా బాయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మహాత్మ చిత్రపటానికి పూజలు నిర్వహించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గురుస్వామి, మాజీ వార్డ్ మెంబర్ కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురం లో... విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నేతలు.**



**హిందూపురం అక్టోబర్ 2 సీమ వార్త సాయంత్రం.** భారతీయ జనతా పార్టీ జాతీయ సెల్స్ కో కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా కేక్ కట్ చేసి అనంతరం స్థానిక లేపాక్షి రోడ్ కైవారం యోగి నారాయణ సేవాసంస్థ నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సంస్థ నిర్వాహకులు రవిశంకర్ కు 2(50ఎస్త్ర) పాకెట్స్ బియ్యం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నంద్యాల జిల్లా ఇంచార్జి పి డి పార్థసారథి సీనియర్ నాయకులు వరప్రసాద్ ఆదర్శ్ కుమార్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుమలేశ్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ లేపాక్షి మాజీ అధ్యక్షులు బద్రి వెంకటరామిరెడ్డి సునీల్ గోవిందరాజులు శేఖర్ నాగరాజు సుబ్రమణ్యం అడ్వకేట్ గోవిందు పాతలింగ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## గాంధీ బాటలో నడవడమే...

## ఆయనకు మనం ఇచ్చే నివాళులు.

**పెనుగొండ ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**



**పెనుకొండ అక్టోబర్ 2 సిమ వార్త సాయంత్రం.** ప్రగతి ఉ గ్లోబల్ జెన్ పాఠశాలల చైర్మన్ శ్రీనివాసులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. పెనుకొండ పట్టణం లోని ప్రగతి ఉ గ్లోబల్ జెన్ పాఠశాలల చైర్మన్ శ్రీనివాసులు విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీగా గాంధీ సర్కిల్ వరకూ వెళ్లి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల సమర్పించి ఘనమైన నివాళులు అర్పిస్తూ విద్యార్థులకు చైర్మన్ శ్రీనివాసులు తన విలువైన సందేశాన్ని "సత్యమే దైవం, అహింసే మార్గం అని చాటిన గాంధీజీ బాటలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. నేటి యువత గాంధీజీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని" వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల డైరెక్టర్ సాయి శ్రీధర్, ప్రిన్సిపాళ్ళు,ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ వర్కర్స్ సమస్యలపై... బాపూజీకి వినతి.

**వినతి పత్రం అందజేసిన సిఐటియు మండల అధ్యక్షులు.**




**గోరంట్ల అక్టోబర్ 2 సిమ వార్త సాయంత్రం.** అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రం లో ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా మండల కన్వీనర్ కమల్ భాష మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడిలో వేతనాలు పెంచాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లకు 2019 నుండి వేతనాలు పెరగలేదు ఈ కాలంలో నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయి అంగన్వాడీలకు రకరకాల వ్యాపులు తెచ్చి పని భారం పెంచారు. డిమాండ్స్ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలి, రూరల్ లో ఉన్న అంగన్వాడి వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలి, హెల్పర్లకు ప్రమోషన్ గైడ్లైన్స్ ఇచ్చిన జీవో 5 ను సవరించాలి, పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంటర్ గా మార్పు చేయాలి,1972 పేమెంట్ ఆఫ్ గ్రేట్ చట్టప్రకారం సర్వీస్ లో ఉంది మధ్యలో మానుకున్న లేక చనిపోయిన వారికి కూడా గ్రాట్యూటీ అమలు చేయాలి, నవచేతన యాప్ ఐ వి ఆర్ కాల్స్ ను రద్దు చేయాలి, పెండింగ్ లో ఉన్న టీఏ బిల్లులు ఇవ్వాలి అదేవిధంగా అంగనవాడి పిల్లలకు తల్లికి వందనం అమలు చేస్తున్నందుకు అభినందనలు రూరల్ లో ఉన్న అంగన్వాడీలకు మరియు వారి కుటుంబ సభ్యులకు వితంతు వృద్ధాప్య పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు ఏమీ అమలు కావడం లేదు అంగన్వాడి పిల్లలకు రేషన్ కార్డులో ఇవ్వడం లేదు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో భవిష్యత్తు ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్,నంజుండ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీల( చిట్టి), మనోహరమ్మ, పద్మావతి కృష్ణవేణి సువర్ణరేఖ నిర్మల అనుష పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాసంస్థల్లో...గాంధీ జయంతి వేడుకలు




**గోరంట్ల అక్టోబర్ 2 సిమ వార్త సాయంత్రం.** స్థానిక ఎస్పి వివిఎం డిగ్రీ కళాశాల మరియు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలు సంయుక్తంగా కళాశాలాల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ పి ఓ లు ఆజాద్, బాల మోహన్, ధోని మోహన్ ల పర్యవేక్షణలో మహాత్మా గాంధీ మరియు లా బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ గాంధీ ఆశయాలతో ముందుకెళ్లాలని హింసకు హింస సమాధానం కాదని అహింసా మార్గంలో సంయమనంతో ముందుఁజూ వెళ్తే దేనినైనా సాధించవచ్చని తెలియజేసారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన తన జీవితాంతం సత్యం, అహింస అనే రెండు బలమైన ఆయుధాలను నమ్ముకున్నారు. బ్రిటీష్ వారి పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడానికి ఆయన అహింసా మార్గంలోఁజూ అనేక ఉద్యమాలు నడిపించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల ద్వారా ప్రజలందరిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు.గాంధీజీ కేవలం ఒక నాయకుడే కాదు, ఆయనో గొప్ప తత్వవేత్త. సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన, హిందూ–ముస్లిం ఐక్యత కోసం ఆయన ఎంతగానో తపించారు. మనమందరం ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ, పరిశుభ్రతపై ఆయన ఇష్టాన్ని గౌరవిస్తూ స్వచ్ఛ భారత్ లాంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు కవిత, ధనమ్మ, లక్ష్మి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881